క్లుప్తంగా

27న దివ్యాంగుల బస్‌పాస్ మేళా

చర్ల: ఈ నెల 27న చర్లలోని ఆర్టీసీ బస్టాండ్‌లో దివ్యాంగులకు బస్ పాసులను జారీ చేసేందుకు దివ్యాంగుల బస్‌పాస్‌ల మేళాను ఏర్పాటు చేసినట్లు భద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్ తిరుపతి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. 27 ఉదయం 9.00 గంటల నుంచి ఆ మేళా ప్రారంభమవుతుందని తెలిపారు. బస్ పాసుల కోసం వచ్చే వారు సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్సులతో పాటు 2కలర్ పాస్ పోటోలు తీసుకొని రావాలని తెలిపారు.

విద్యార్థులకు వైద్య శిబిరం

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణంలోని వికాసం ప్రత్యేక బాలల పాఠశాలలో బుధవారం విద్యార్థులకు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా భద్రాచలం ప్రథమ శ్రేణి న్యాయమూర్తి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాలలను ఆయన తనిఖీలు చేసి, విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఏజీపీ శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపాల్ అరుణకుమారి, భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చైతన్య, వైస్ ప్రెసిడెంట్ ఎంవీ రమణ న్యాయవాదులు అవులూరి సత్యనారాయణ, తిరుమల రావు, సాధనపల్లి సతీష్, అంజలి, సంధ్యారాణి పాల్గొన్నారు.

సీపీఎం గ్రామసభలు

భద్రాచలంఅర్బన్: రామాలయం ఏరియా గంగమ్మ తల్లి సీపీఎం శాఖ ప్రథమ మహాసభకు సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు సున్నం గంగా, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యుడు పి.సంతోష్ కుమార్, పట్టణ కమిటీ సభ్యుడు కుంజా శ్రీనివాస్, ఎస్‌డి.ఫిరోజ్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.
అశోక్ నగర్‌లో.. సీపీఎం అశోక్ నగర్ శాఖ ఏడో మహాసభ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చ వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యుడు పారెల్లి సంతోష్ కుమార్ అధ్యక్షత వహించగా మాజీ పార్లమెంట్ సభ్యుడు మిడియం బాబురావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. నాయకులు పాల్గొన్నారు.
దుమ్ముగూడెం: మండలంలోని భీమవరం గ్రామంలో జరిగిన సీపీఎం గ్రామ మహా సభలో మండల కార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్యలు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. పార్టీ మండల కమిటీ సభ్యుడు సోయం నాగమణి, మాజీ సర్పంచ్ తోడం తిరుపతిరావు, కోడి వీరస్వామి, సున్నం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.
చర్ల: విజయకాలనీలో జరిగిన శాఖ మహాసభలో సీపీఎం రాష్ట్ర నాయకుడు మచ్చా వెంకటేశ్వరావు పాల్గొని ప్రసంగించారు. మండల కార్యదర్శి మచ్చా రామారావు, మండల కమిటీ సభ్యులు నరేష్, చంటి తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు చేపట్టాలి

అశ్వారావుపేట: బీజేపీ సభ్యత్వ నమోదును లక్ష్యాన్ని ప్రతి ఒక్కరూ పూర్తి చేయాలని ఆ పార్టీ సభ్యత్వ నమోదు ప్రభావరి శ్రీవర్ధన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కేవీ రంగా కిరణ్ పిలుపునిచ్చారు. మండల పార్టీ అధ్యక్షుడు బండారు చంద్రశేఖర్ అధ్యక్షతన అశ్వారావుపేటలో బుధవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లాలో అత్యధిక సభ్యత్వాలు నమోదు చేసిన అశ్వారావుపేట మండల అధ్యక్షుడు బండారు చంద్రశేఖర్‌ను అభినందించారు. సమావేశంలో సభ్యత్వ నమోదు కన్వీనర్ ముసుగు శ్రీనివాస్‌రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మారావు, ముసలయ్య, పున్నం భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం

బూర్గంపాడు: మండల పరిధిలోని సారపాక పట్టణంలో స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఐటీసీ వావ్ సంస్థ (ఈశ్రీ ఫౌండేషన్) ఆధ్వర్యంలో విద్యార్థులో ప్లాస్టిక్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మసీద్ రోడ్డు నుంచి సెంటర్ వరకు విద్యార్థులలో ప్లాస్టిక్ ఫ్రీ సమాజంపై ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ జమాల్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఐటీసీ అడ్మిన్ మేనేజర్ చెంగల్ రావు, ఐటీసీ వావ్ సంస్థ బాధ్యులు రమ్య, సౌజన్య, రాజేశ్వరి ఉన్నారు.

ఆర్థిక సాయం

అశ్వాపురం: మండల పరిధిలోని మొండికుంట గ్రామ పంచాయతీలోని బీజీ కొత్తూరు గ్రామానికి చెందిన యువకుడు ఆకిటి రాజశేఖర్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆర్థిక ఇబ్బందులు పడుతున్న అతని కుటుంబానికి మల్లెలమడుగు జెడ్పీ స్కూల్‌లో 2005–06 పదో తరగతి బ్యాచ్‌కు స్నేహితులు బుధవారం సుమారు రూ.65 వేలు అందించారు.

కరపత్రాలు ఆవిష్కరణ

అశ్వారావుపేట: తెలంగాణ ఆయిల్‌ఫెడ్ అశ్వారావుపేట జోన్ ఆయిల్‌ఫాం గ్రోవర్స్ సొసైటీ ద్వితీయ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు తుంబూరు మహేశ్వరరెడ్డి, కొక్కెరపాటి పుల్లయ్య పిలుపునిచ్చారు. బుధవారం అశ్వారావుపేటలోని సొసైటీ కార్యాలయం వద్ద కరపత్రాన్ని సీనియర్ రైతు దండు రామరాజు ఆవిష్కరించారు. అక్టోబర్ 2న స్థానిక గిరిజన భవన్‌లో వార్షికోత్సవం జరుగుతుందని తెలిపారు.

మత్తుతో యువత చిత్తు కావొద్దు

- మాదక ద్రవ్యాలపై పోలీసుల అవగాహన
- రవాణా, వినియోగంపై చర్యలుంటాయని హెచ్చరిక
- సమాచారం ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి


భద్రాచలంఅర్బన్: ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ మధుప్రసాద్


చంద్రుగొండ: మత్తు పదార్థాల నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

భద్రాచలంఅర్బన్: మాదకద్రవ్యాలకు అలవాటు పడి యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని భద్రాచలం టౌన్ పోలీసులు హెచ్చరించారు. భద్రాచలం టౌన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా బుధవారం పట్టణంలోని పలు చోట్ల అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాచలం టౌన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు, కాలనీ వాసులకు అవగాహన కల్పించారు. అనంతరం భద్రాచలం టౌన్ ఎస్ఐలు మధుప్రసాద్, పీవీఎన్‌రావు, విజయలక్ష్మిలు మాట్లాడారు.

కార్యక్రమంలో భద్రాచలం ట్రాఫిక్ ఏఎస్ఐలు, టౌన్ ఏఎస్ఐలు, సిబ్బంది, ప్రజలు, ఆటోల డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.
గుండాల: అతి చిన్న తన వయస్సులోనే మద్యం, డ్రగ్స్, పొగాకు, గంజాయి తదితర వాటికి అలవాటు పడి ప్రాణాలు తీసుకుంటున్నారని, విద్యార్థులు, యువత వీటికి దూరంగా ఉండాలని గుండాల ఎస్సై రాజమౌళి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గురుకుల కళాశాల, పాఠశాల విద్యార్థులకు మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించారు. ఈ ప్రాంతంలో గంజాయి, డ్రగ్స్ విక్రయించినా, సేవించినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.
చంద్రుగొండ: మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం ఆవగాహనా సదస్సు నిర్వహించారు. ప్రధాన సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మత్తు పదార్థాలకు బానిసలైన కుటుంబాల పరిస్థితిని వివరించారు. మత్తు కారణంగా ఆర్థికంగా, ఆరోగ్యపరంగా నష్టపోతారని వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.
చర్ల: స్థానిక వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. చర్లలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొయ్యూరు ప్రభుత్వ వైద్యశాల అధికారి డాక్టర్ శ్రీధర్ పొగాకు వల్ల కలిగే నష్టాలు, దురయ్యే అనారోగ్య పరిస్థితులకు వివరించారు. అంతకు ముందు వైద్య సిబ్బంది చర్లలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమణరావు, హెచ్‌ఈఓ వేణుగోపాలకృష్ణ, హెచ్‌ఎస్ రాంప్రసద్, హెచ్‌ఏ లలిత, ఆశా కార్యకర్తలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.
దుమ్ముగూడెం: మండలంలోని యువత గంజాయి, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని దుమ్ముగూడెం పోలీసులు సూచించారు. ఈ మేరకు బుధవారం గ్రామాల్లోని యువకులకు అవగాహన కల్పించారు. ఎస్ఐ గణేష్ మాట్లాడుతూ.. డ్రగ్స్ నిర్మూలను సహకరించాలని, రవాణా, వినియోగంపై సమాచారం ఇవ్వాలని అన్నారు.

ఎమ్మెల్యే దత్తత గ్రామానికి నిధులు


నిధుల మంజూరు పత్రాన్ని గ్రామస్తులకు అందిస్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

అశ్వారావుపేటరూరల్: నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ దత్తత తీసుకున్న అశ్వారావుపేట మండలంలోని మారుమూల అటవీ ప్రాంతం చెన్నాపురం గ్రామంలో అభివృద్ధి పనులకు బుధవారం ప్రారంభించారు. ఇటీవలే గ్రామంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో తాను దత్తత తీసుకున్న గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చిన ఐదు రోజులకే.. సీసీ రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణాలకు రూ.1.07కోట్లను మంజూరు చేయించారు. ఆయా పనులకు భూమి పూజ చేశారు. ఉపాధి హామీ పథకం, ఎమ్మెల్యే కోటా నిధుల కింద మంజూరు చేసిన ఆర్డర్ కాపీను గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రెండు నెలల వ్యవధిలోనే ఈ పనులన్నీ పూర్తి చేస్తామని అన్నారు. పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మండలంలోని కన్నాయిగూడెం, రామన్నగూడెం గ్రామాల్లోని ఐటీడీఏ పాఠశాలల్లో నూతనంగా ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌లను ప్రారంభించారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, పీఆర్ డీఈఈ శ్రీధర్, ఏపీఓ రామచంద్రరావు, కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, తుమ్మా రాంబాబు, జూపల్లి ప్రమోద్, ఆకుల శ్రీను పాల్గొన్నారు.

జిల్లాస్థాయి క్రీడాపోటీలకు ఎంపిక


అశ్వారావుపేట: ఎంపికైన విద్యార్థులు..

అశ్వారావుపేట: అశ్వారావుపేట బీసీ బాలుర గురుకులం విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయినట్లు ప్రిన్సిపాల్ ఏ.రేణుకారాణి బుధవారం తెలిపారు. అండర్ 17 ఖోఖో, కబడ్డీ, అథ్లెటిక్స్‌లో కె.అశోక్ కుమార్, ఎ.చరణ్‌తేజ, నాగచైతన్య, రోహిత్, కార్తీక్, హర్ష నాయక్‌లు జిల్లా పోటీలకు ఎంపికయినట్లు తెలిపారు. ఎంపికైన వారిని ప్రిన్సిపాల్, పీఈటీ వసంత్ అభినందించారు.
మైనారిటీ విద్యార్థినుల ప్రతిభ
దమ్మపేటలో జరిగిన జోనల్ క్రీడాపోటీల్లో అశ్వారావుపేట మైనారిటీ బాలికల గురుకులం విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ తూము సంగీత బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అథ్లెటిక్స్ విభాగంలో 10 బహుమతులు, కబడ్డీ, ఖోఖో విభాగాల్లో కూడా బహుమతులు సాధించినట్లు తెలిపారు. జోనల్ క్రీడల్లో విజయం సాధించిన విద్యార్థినులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో కూడా రాణించాలని ఆకాంక్షిస్తూ వారిని అభినందించారు.
విజేతలకు బహుమతులు
అన్నపురెడ్డిపల్లి: విద్యార్థులు క్రీడల్లో రాణించాలని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జోనల్ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈఓ ఆనంద్ కుమార్, జయకర్, రాజ్యలక్ష్మి, సునందా, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే విస్తృత పర్యటన


గీత కార్మికుల శిక్షణలో ఎమ్మెల్యే వెంకట్రావు

దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండలంలో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు బుధవారం విస్తృతంగా పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా చిన్ననల్లబల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రొహిబిషన్–ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన గీత కార్మికులకు కాటమయ్య రక్షా కవచ్ శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గీత కార్మికులను ఆపద నుంచి ఆదుకోవడానికి ప్రభుత్వం ఐఐటీ నిపుణులతో తయారు చేయించిన 'కాటమయ్య రక్షణ కవచం(మోకులు)' సేఫ్టీ కిట్లను గౌడలన్నకు శిక్షణ ఇచ్చి అందజేస్తామని తెలిపారు. అనంతరం చిన్న బండి రేవు గ్రామంలో ప్రాథమిక వైద్య శిబిరాన్ని సందర్శించి అనారోగ్యంతో బాధపడుతున్న వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైద్యశాలలో డాక్టర్లతో మాట్లాడి పేద ప్రజలకు అన్ని రకాల వైద్య సదుపాయాలు అందే విధంగా చుడాలని ఆదేశించారు. అనంతరం కాశీనగరం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార వారోత్సవాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ, మండల నాయకులు లంక అబ్బులు, మట్టా శివాజీ, పిలక వెంకటరమణ రెడ్డి, కోడి చంటి, డాక్టర్ రేణుకారెడ్డి, వైద్య సిబ్బంది నాగేశ్వరావు, ఏ ఎస్ ఎం పూసం భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓల బాధ్యతల స్వీకరణ

అన్నపురెడ్డిపల్లి: అన్నపురెడ్డిపల్లి మండల విద్యాశాఖ అధికారిగా ఆనంద్‌కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం మండల ఎంఈఓగా పనిచేస్తున్న సత్యనారాయణ పెనుబల్లికి బదిలీపై వెళ్లారు. ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా విధులు నిర్వహిస్తున్న ఆనంద్‌కుమార్ మండల ఇన్‌చార్జ్ ఎంఈఓగా నియమితులయ్యారు. నూతనంగా ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన ఆనంద్‌కుమార్, బదిలీపై వెళ్తున్న సత్యనారాయణను పీఆర్‌టీయూ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు శాలువాలు కప్పి సన్మానించారు.
పినపాకకు నాగయ్య..
పినపాక: మండల విద్యాశాఖ అధికారిగా కె.నాగయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ బయ్యారం జడ్పీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న కె.నాగయ్యకు మండల విద్యాశాఖ అధికారిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. మండలంలో విద్యావ్యవస్థను పటిష్టపరిస్తామని, ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణ శాతం పెంచేందుకు కృషి చేస్తామని నాగయ్య తెలిపారు.
చంద్రుగొండకు సత్యనారాయణ..
చంద్రుగొండ: మండల విద్యాశాఖాధికారిగా ఎస్.సత్యనారాయణ బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఇంతకాలం ఎంఈఓగా పనిచేసిన సత్తెనపల్లి సత్యనారాయణ బదిలీపై ఖమ్మం జిల్లా వీఎం.బంజరకు వెళ్లారు. నూతనంగా భాధ్యతలు చేపట్టిన ఎంఈఓకు ఉపాధ్యాయ సంఘాలు సాదరంగా ఆహ్వానం పలికాయి.

ఉద్యమవీరుడు 'కొండా'


విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగూరుటౌన్: ప్రజల కోసమే జీవించిన కొండా లక్ష్మణ్ బాపూజీ స్వతంత్ర్య ఉద్యమం, తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించారని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండలంలోని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. మండల తహసీల్దార్ రాఘవరెడ్డి, జిల్లా పంచాయతీ రాజ్ ఈఈ మంగీలాల్, మండల పరిషత్ అధికారి శ్రీనివాస్, ఎంపీఓ పల్నాటి వెంకటేశ్వరరావు, డివిజన్ పంచాయతీ డీఈ సత్యనారాయణ, సమితిసింగారం కార్యదర్శి శ్రీకాంత్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పీరినాకి నవీన్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు దుస్సా సమ్మయ్య, రుద్ర నాగరాజు, మహేశ్వరపు రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు బీమా

అన్నపురెడ్డిపల్లి: మండలంలోని వివిధ పంచాయతీల్లో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు ఆయా పంచాయతీల ద్వారా పోస్టల్ శాఖ నుంచి బీమా పాలసీలను అందించారు. ఈ మేరకు బుధవారం మండలంలోని నర్సాపురం పంచాయతీలో పంచాయతీ కార్మికులకు మండల వైద్యాధికారిణి డా.ప్రియాంక వైద్య పరీక్షలు నిర్వహించగా, పోస్టల్ సిబ్బంది బీమా పాలసీలను చేశారు. తహసీల్దార్ జగదీశ్వర్ ప్రసాద్, ఎంపీడీఓ మహాలక్ష్మి, ఎంపీఓ షబ్నా, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

లాభాల వాటా ఇప్పించాం..

మణుగూరుటౌన్: సింగరేణి కార్మికులకు లాభాల వాటా, దసరా అడ్వాన్స్, దీపావళి బోనస్ ఇప్పించిన ఘనత ఏఐటీయూసీదేనని సంఘం ప్రధాన కార్యదర్శి కొమిరి రాజ్‌కుమార్ తెలిపారు. మణుగూరులోని సీపీఐ కార్యాలయంలో బుధవారం ఆయన ఏఐటీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు వై.రాంగోపాల్‌తో కలిసి మాట్లాడారు. ఓసీ–2 గనిలో జరిగిన గేట్ మీటింగ్‌లో కూడా వారు మాట్లాడారు. నాయకులు రామనర్సయ్య, మేకల ఈశ్వర్, పుల్లారావు, నాగరాజు, ఆదర్ల సురేందర్, కుమారస్వామి, రవికుమార్, కిశోర్‌బాబు, రత్నం శివ, సందీప్, దుర్గ్యాల సుధాకర్ పాల్గొన్నారు.

ప్రశస్త్ యాప్‌పై అవగాహన


మణుగూరురూరల్: అవగాహన కల్పిస్తున్న ఎంఈఓ వీరస్వామి

మణుగూరురూరల్: మండల కేంద్రంలోని మణుగూరు జెడ్పీ కోఎడ్యుకేషన్ పాఠశాలలో దివ్యాంగ పిల్లలను గుర్తించేందుకు రూపొందించిన ప్రశస్త యాప్‌పై ఉపాధ్యాయులకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ వీరస్వామి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి స్వర్ణజ్యోతి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి.నాగశ్రీ, శ్రీలత, యశోద, ప్రత్యేక విషయ నిపుణులు నాగశ్రీ, శ్యాం నాయక్, క్లస్టర్ రీసోర్స్ పర్సన్లు, ఎంఐఎస్ కోఆర్డినేటర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.
దుమ్ముగూడెం: మండలంలోని పర్ణశాల, రేగుబల్లి–1 పరిధిలోని అన్ని పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు బుధవారం ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో 105 మంది వరకు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిక్షకులు మాట్లాడుతూ.. ప్రశస్త అనగా పాఠశాలల్లోని విద్యార్థులకు స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి వారిలోని శారీరక, మానసిక వికలాంగత్వాన్ని గుర్తించడమని వివరించారు. ప్రతీ పాఠశాలలోని విద్యార్థులకు ఈ నెల, వచ్చే నెలలో స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించాలని ఎంఈఓ సున్నం సమ్మయ్య ఆదేశించారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి రామారావు, పర్ణశాల ఇన్‌చార్జ్ హెచ్‌యం ఏజే ప్రభాకర్, ఐఈఆర్టీలు సతీష్, రాగిని తదితరులు పాల్గొన్నారు.

స్కానింగ్ సెంటర్ల తనిఖీ

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణంలోని పలు స్కానింగ్ సెంటర్లను బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాచలం డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ చైతన్య, డిప్యూటీ డెమో మొహమ్మద్ ఫైజ్ మోహి ఉద్దీన్‌లు మాట్లాడుతూ.. స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం చట్టరిత్యా నేరమని అన్నారు. అనంతరం స్కానింగ్ సెంటర్లలో మిషన్ల పని తీరు, రిజిస్టర్లను కోణాల్లో పరిశీలించారు.

కల్వర్టు పరిశీలన

దుమ్ముగూడెం: మండలంలోని తూరుబాక గ్రామంలో భద్రాచలం–చర్ల ప్రధాన రహదారిపై కుంగిన కల్వర్టును తహసీల్దార్ అశోక్ కుమార్ బుధవారం పరిశీలించారు. మండలంలో ఈ మధ్య కాలంలో వచ్చిన గోదావరి వరద నీటికి కల్వర్టు కింద ఉన్న మట్టి పూర్తిగా కొట్టుకుపోవడంతో పాటు కల్వర్టుపై పెద్ద గొయ్యి ఏర్పడింది. ఈ నేపథ్యంలో తహసీల్దార్ కల్వర్టును పరిశీలించారు.

సమీక్ష సమావేశం

కరకగూడెం: మండలంలో 16 గ్రామ పంచాయతీల కార్యదర్శులతో బుధవారం స్థానిక, మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు వివిధ ప్రభుత్వ కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ఎంపీడీఓ కుమార్.. పలు అంశాలపై సలహాలు, సూచనలిచ్చారు.

నేత్రదానం

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణంలోని కొత్తపేట కాలనీ నివాసం ఉండే పరిసే రూపావతి (62) అనారోగ్యంతో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. కాగా ఆమె భర్త నరసింహ రావు మరొకరికి చూపునివ్వాలనే ఉద్దేశ్యంతో రూపావతి రెండు నేత్రాలను హైదరాబాద్‌కు చెందిన అగర్వాల్ ఐ బ్యాంక్ సంస్థ రిప్రెసెంటేటివ్ జానీకి అందజేశారు.

వైద్య పరీక్షలు

దుమ్ముగూడెం: స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు మండలంలోని ములకపాడు, పర్ణశాల, నర్సాపురం ప్రాథమిక వైద్యశాల పరిధిలోని మల్టీపర్పస్ వర్కర్‌లకు వైద్య పరీక్షలను బుధవారం నిర్వహించారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ చైతన్య, డాక్టర్ పుల్లారెడ్డి, డాక్టర్ రేణుకారెడ్డి, డాక్టర్ సుభాష్, వైద్య సిబ్బంది ఈశ్వరమ్మ, ధర్మయ్య, వెంకట నర్సమ్మ, అమ్మాజీ, నాగేశ్వరావు, పార్వతి, నర్సమ్మ పాల్గొన్నారు.

బాధితులకు 'చేయూత'

బూర్గంపాడు: మండల పరిధిలోని కృష్ణసాగర్ పంచాయతీ బత్తుల నగర్ గ్రామంలో సోడె వెంకటేశ్ ఇల్లు దగ్ధం కాగా.. చేయూత ట్రస్ట్ నిర్వాహకులు బుధవారం రూ.5వేలు అందించారు. కై ఫ్ నాగిరెడ్డి, జక్కి రెడ్డి మల్లారెడ్డి, గాది నర్సిరెడ్డి, వెంకటేశ్వర్లు, శనగా మల్లేశ్వరరావు, కామిరెడ్డి వెంకటరెడ్డి, బిజ్జం వెంకటరామిరెడ్డి, శ్రీనివాసరావు, బాలు, వాసు పాల్గొన్నారు.

మృతులకు నివాళి

దమ్మపేట: మండలంలోని బూర్గుగుంపు గ్రామానికి చెందిన పిడుగు పాటు మృతులు కట్టం నాగశ్రీ, సున్నం అనూష భౌతికకాయాలను స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సందర్శించి, పూలమాలతో నివాళులర్పించారు. తీవ్ర అస్వస్థతకు గురైన రత్తమ్మ, రాజమ్మ, సీతమ్మలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

సర్వే పూర్తి చేయాలి

కరకగూడెం: మండలంలోని బీఎల్‌ఓలతో తహసీల్దార్ నాగ ప్రసాద్ బుధవారం స్థానిక తహసీల్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి ఇంటింటా ఓటర్ సర్వేను త్వరగా పూర్తి చేయాలన్నారు. కొత్తగా ఓటు హక్కు కోసం, మార్పులు, చేర్పుల కోసం వచ్చిన దరఖాస్తులను క్షుణంగా పరిశీలించాలన్నారు. సమావేశంలో ఆర్ఐలు షేక్ హుస్సేన్, కృష్ణ ప్రసాద్, సిబ్బంది హరీష్, నర్సింహారావు, కొండల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

త్వరలో బీఆర్ఎస్ నూతన కమిటీలు

మణుగూరురూరల్: రానున్న పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న బీఆర్ఎస్ మండల, పట్టణ కమిటీలను రద్దు చేస్తున్నట్లు, త్వరలోనే నూతన కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల, పట్టణ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు వట్టం రాంబాబు, కుంటా లక్ష్మణ్, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, బొలిశెట్టి నవీన్, ముద్దంగుల కృష్ణ, కత్తి రాము, అక్కి నర్సింహారావు, టీబీజీకేఎస్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు నాగెల్లి వెంకట్, మహిళా నాయకులు పాకాల రమాదేవి, ధరావత్ రమాదేవి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు కృషి


గ్రామస్తులతో మాట్లాడుతున్న డీఎస్పీ రవీందర్ రెడ్డి

కరకగూడెం: సమాజంలో శాంతి భద్రతల కోసం ప్రజలు, పోలీసులు కలిసి పనిచేయాలని మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం మండల పరిధిలోని వలస ఆదివాసీ గ్రామమైన రేగళ్లలో పర్యటించి గ్రామస్తులతో మాట్లాడుతూ.. ప్రశాంత వాతావరణంలో జీవనం సాగించాలని, అపరిచిత వ్యక్తులకు ఎట్టిపరిస్థితుల్లో గ్రామంలో ఆశ్రయం ఇవ్వొద్దని అన్నారు. అనంతరం కరకగూడెం పోలీస్ స్టేషన్ ను సందర్శించి పలు రికార్డులను పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. పెండింగ్ కేసులపై ఆరా తీశారు. కార్యక్రమంలో ఏడూళ్ళ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు, స్థానిక ఎస్సై రాజేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్ ఎదుట ధర్నా

మణుగూరురూరల్: బీఎల్‌వోలకు ఎన్నికల డ్యూటీ, సర్వే నిర్వహణ నగదును చెల్లించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో మణుగూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు మాట్లాడుతూ.. ఎన్నికల విధులు, సర్వే వంటి అదనపు పనులు చేసిన బీఎల్‌ఓలకు నగదును చెల్లించాల్సి ఉండగా.. నేటికి ఇవ్వకపోవడం దారుణమన్నారు. సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి అందజేశారు. కార్యక్రమంలో బీఎల్‌ఓలు మల్లీశ్వరి, సుజాత, శ్యామల, కుమారి, రాణి, పాపమ్మ, వేణుగోపాల్, భద్రమ్మ, యశోద, మంగతాయారు తదితరులు పాల్గొన్నారు.

కష్టతరంగా పంట సర్వే

మణుగూరుటౌన్: క్షేత్రస్థాయిలో తిరుగుతూ 1.65లక్షల ఎకరాలకు సంబంధించి ప్రతిగుంట భూమిని డిజిటల్ క్రాప్ సర్వే చేయడం కష్టతరంగా మారిందని వ్యవసాయ విస్తరణ అధికారులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు విన్నవించారు. బుధవారం ప్రజాభవన్‌లో ఎమ్మెల్యేను కలిసిన అధికారులు.. నియోజకవర్గంలో కేవలం 17మంది ఏఈఓలు మాత్రమే ఉన్నారని, అదనంగా మరో 17 మంది సహాయకులను నియమించాలని విన్నవించారు. రైతు వేదిక నిర్వహణ ఖర్చు మంజూరుతో పాటు ఉచిత కరెంట్ వర్తింపజేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఏఈఓ లక్ష్మణరావు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభం

కరకగూడెం: మండలంలోని పద్మాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని నీలాద్రిపేటలో గుడ్ క్లాప్, సహస్ర గ్రూప్ హైదరాబాద్ వారి సహకారంతో ఆధార్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం సంస్థ వ్యవస్థాపకుడు తోలెం రమేష్ ప్రారంభించారు. అనంతరం చిన్నారులకు పలకలు అందజేశారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ రాజమణి, పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు, జాతీయ ఆదివాసీ గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొగ్గల ఆర్కే దొర, అడ్వకేట్ డీఎస్ మూర్తి దొర, సంస్థ సభ్యులు బట్ట బిక్షపతి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యసేవలు అందించాలి

బీఆర్ఎస్ అధిష్టానం ఆదేశాల మేరకు బుధవారం పార్టీ నాయకులు ప్రభుత్వ వైద్యశాలలను సందర్శించారు. ఆయా మండలాల్లోని పార్టీ అధ్యక్షుల నాయకత్వంలో బీఆర్ఎస్ శ్రేణులు పీహెచ్‌సీలలో వైద్య సేవల తీరును పరిశీలించారు. రోగులు, వైద్య సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రస్తుతం ఆస్పత్రిలో వైద్యసేవలు కుంటుపడ్డాయని, తిరిగి వైద్యసేవలను మెరుగు పర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


మణుగూరురూరల్: వైద్య సేవలపై ఆరా తీస్తున్న మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు


ములకలపల్లి: ఆస్పత్రి వద్ద మాట్లాడుతున్న మోరంపూడి అప్పారావు


బూర్గంపాడు: వైద్యాధికారితో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు